**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 13.10.2024** **సమయం 1810 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.దేశ సమైక్యతను పెంపొందించాలనీ, సాంస్కృతిక వారసత్వాన్ని చెక్కుచెదరకుండా కాపాడుకోవాలని హైదరాబాద్ లో ఈరోజు జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు.**

**2.రాష్ట్ర శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ నియామకం రాజ్యాంగ బద్ధంగానే జరిగిందని మంత్రి డి శ్రీధర్ బాబు ఈ రోజు స్పష్టం చేశారు.**

**3. రాష్ట్రంలో దేవాలయ భూములను కాపాడేందుకు గట్టి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు.**

**4.ఈ నెల 21 నుంచి 27వ తేదీ వరకు జరిగే తెలంగాణ గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షల హాల్ టికెట్లు రేపటి నుంచి అందుబాటులో ఉంటాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది.**

ALAI BALAI:

-దేశ సమైక్యతను పెంపొందించాలనీ , పండుగల ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని చెక్కుచెదరకుండా కాపాడుకోవాలని హైదరాబాద్ లో జరిగిన ప్రతిష్ఠాత్మక అలైబలై కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు దసరా పండుగ మర్నాడు అలై పలై ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉత్తరాఖండ్

రాజస్థాన్ మేఘాలయ రాష్ట్రాల గవర్నర్లు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు హాజరయ్యారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ 2005 లో తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దసరా పండుగ అనంతరం మర్నాడు జరుపుకునే ఈ పండుగలో సమాజంలో వివిధ వర్గాల ప్రజలు ఒకే వేదిక పైకి వచ్చి ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, ప్రస్తుతం సమైక్యత అనేది ఎంతగానో అవసరమని పండుగలు సాంస్కృతిక వారసత్వాన్ని మరింత పటిష్టం చేస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ ఆలే బలై తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రగతిని సూచిస్తుందని, భారతీయ పండుగలు వివిధ వర్గాల ప్రజల మధ్య సమైక్యతను పెంపొందిస్తాయని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ అలైబలై సంప్రదాయాన్ని కొనసాగించడంలో చేస్తున్న అవిశ్రాంతమైన కృషిని ప్రశంసించారు. రాజకీయాలకి అతీతంగా వివిధ పార్టీల నాయకులు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను ఒకే తాటిపైకి తీసుకువస్తుందని అంటూ అలేబలై ద్వారా దత్తాత్రేయ సమైక్యతను పెంపొందించేందుకు చేస్తున్న ప్రయత్నం స్ఫూర్తిదాయకమని, రాజకీయ నాయకులు ప్రజల మధ్య సద్భావనను పెంపొందిస్తుందని అన్నారు కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బహిరంగంగా మాట్లాడేటప్పుడు సంయమనం పాటించవలసిన అవసరం ఉందని, సిద్ధాంత పరంగా ఎటువంటి విభేదాలు

ఉన్నప్పటికీ బహిరంగంగా, ప్రజాజీవనంలో అందరూ సంయమనం తో వ్యవహరించి ఎన్నికల తరువాత ప్రజా శ్రేయస్సు కోసం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు తలసాని శ్రీనివాస్ యాదవ్ శ్రీనివాస గౌడ్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సిపిఐ ఎమ్మెల్యే కే సాంబశివరావు మొదలైన వారు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక జానపద కళారూపాలను సంప్రదాయాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

SRIDHAR BABU:

-రాష్ట్ర శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగిందని పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు ఈరోజు స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శలను తిప్పి కొడుతూ ఆయన, నియామకం విషయంలో ఎటువంటి ఉల్లంఘున జరగలేదని ప్రతి దాన్ని రాజకీయం చేయడం సముచితం కాదని అన్నారు. హరీష్ రావు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో అందరికీ తెలుసునని అంటూ మంత్రి, సభ అధ్యక్షుడు ప్రతి అంశాన్ని పరిశీలించిన అనంతరమే నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేశారు. MLC ల అనర్హత వివాదం ఇంకా పెండింగ్ ఉందని ఆయన చెప్పారు.

COUNCIL - BRS

-తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఈరోజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు, పార్టీ ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్, ఇతర పార్టీల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మధుసూదనాచారి 2014 జూన్ 9వ నుంచి 2019 జనవరి 16వ తేదీ వరకు తెలంగాణ శాసనసభ మొదటి స్పీకర్ గా పనిచేశారు. 2021లో ఆయన గవర్నర్ కోటా కింద శాసనమండలికి నామినేట్ అయ్యారు.

HARISH

-కోర్టులో అనర్హత పిటిషన్ పెండింగ్లో ఉన్న సమయంలో పట్నం మహేందర్ రెడ్డిని చీఫ్ విప్ గా నియమించడంపై భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇది రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. బిల్లుల ఆమోదాన్ని సులభతరం చేయడం, ప్రభుత్వ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం చీఫ్ విప్ పాత్ర అని ఉద్ఘాటిస్తూ, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. మహేందర్ రెడ్డి ఎవరికి విప్ జారీ చేస్తారు.... అధికార పార్టీ సభ్యులకా లేక ప్రతిపక్ష పార్టీ సభ్యులకా అని హరీష్ రావు ప్రశ్నించారు.

ENDOWMENTS:

-రాష్ట్రంలో దేవాలయ భూముల సర్వే చేపట్టామని, సర్వే వివరాలు అందిన వెంటనే దేవాలయం భూముల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలియజేశారు. దేవాలయ భూముల ఆక్రమణ జరిగినట్లు తెలిస్తే ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని వారిపై చర్య తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో నాగిరెడ్డిపల్లిలో రమణాేశ్వరాలయంలో మహా శ్రీ చక్రాలయాన్ని మంత్రి ఈ రోజు ప్రారంభించారు.

Congress :

కుల గణన సర్వే చేపట్టాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం పట్ల కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇది సామాజిక న్యాయం పట్ల ఆ పార్టీ నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు. కేంద్రం కులగణన చేపట్టకపోవడాన్ని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జిగా ఉన్న మాణికం ఠాగూర్, కుల గణన ఫలితాలను వెల్లడించకపోవడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. కుల గణన చేపట్టడంలో బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తర్వాత తెలంగాణ మూడవ రాష్ట్రంగా అవతరించనుంది. తెలంగాణలో కులాల సర్వే నిర్వహించడం సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న తిరుగులేని అంకితభావాన్ని తెలియజేస్తుందని ఠాగూర్ పేర్కొన్నారు.

HALL TICKETS

-ఈనెల 21 నుంచి 27వ తేదీ వరకు జరిగే తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల హాల్ టికెట్లు రేపటి నుంచి అందుబాటులో ఉంటాయని, అభ్యర్థులు tspsc.gov.in వెబ్ సైట్ లో తమ వివరాలు నమోదు చేసి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. మొత్తం 31,382 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు హాజరుకానున్నారు.

CANTEEN

-వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేసే లక్ష్యాన్ని నవంబరు నెలాఖరులోగా పూర్తి చేస్తామని వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాంఖడే తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటుకు మహిళా స్వయం సహాయక సంఘాలు ముందుకు రావాలని కమీషనర్ సూచించారు

-VOTERS

రాష్ట్రంలో సాధారణ ఓటర్ల జాబితా సవరణతో పాటు శాసనమండలికి జరిగే ద్వైవార్షిక ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ కూడా కొనసాగుతోంది.. జనవరి ఒకటో తేదీ తుది గడువుగా భారత ఎన్నికల కమిషన్ సవరణ ప్రక్రియను చేపట్టింది ముసాయిదా ఓటర్ల జాబితాను ఈనెల 29వ తేదీన విడుదల చేస్తారు. ముసాయిదాపై అభ్యంతరాలు సలహాలు సూచనలను నెలరోజుల పాటు నవంబర్ 28వ తేదీ వరకు ఆమోదిస్తారు డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలను పిటిషన్లను పరిష్కరించి జనవరి 6వ తేదీన తుది జాబితాను ప్రచురిస్తారు.

TRAFFIC

-దసరా పండుగ ముగియడంతో ప్రయాణికులు స్వస్థలాల నుంచి హైదరాబాద్ కు తిరిగి వస్తున్న క్రమంలో, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి పై రద్దీ నెలకొంది. చౌటుప్పల్ సమీపంలో, పంతంగి టోల్ ప్లాజా వద్ద, రద్దీని నియంత్రించడానికి హైదరాబాద్ వైపు అదనపు బూత్ లను తెరిచారు. పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. గుంటూరు, మిర్యాలగూడ, సాగర్- హైదరాబాద్ రహదారులపై కూడా ట్రాఫిక్ రద్దీ నెలకొంది.

-paddy

కామారెడ్డి జిల్లాలో ఖరీఫ్ సీజన్ వరి కొనుగోళ్ల కోసం 356 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్ వాన్ తెలియజేశారు. గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరికి 2320 రూపాయల కనీస మద్దతు ధర కామన్ రకానికి 2300 రూపాయల కనీస మద్దతు ధర ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు అదనంగా మేలి రకం సన్న వడ్లకి 500 రూపాయలు బోనస్ వస్తారని ఆయన చెప్పారు. కొనుగోలు

కేంద్రాల వద్ద తలెత్తే సమస్యల పరిష్కారానికి జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 08468 220051 ఏర్పాటు చేస్తారని కూడా కలెక్టర్ తెలియజేశారు.

COTTON

-రాజన్న సిరిసిల్ల జిల్లాలో పత్తి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో 42,390 ఎకరాలలో పత్తి పంటను సాగు చేయగా, 30 వేల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. పొడవాటి పత్తికి ప్రభుత్వం క్వింటాలుకు 7,521 రూపాయల మద్దతు ధర ప్రకటించిందని, మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించి మధ్యవర్తుల చేతిలో రైతులు మోసపోవద్దని కలెక్టర్ సూచించారు.

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 13th October, 2024**
**JNR: MGL PAGE NO: 01**

## HEADLINES

1. The Speakers at Alai Bhalai celebrations held in Hyderabad today emphasized the need for promoting unity and keeping intact the cultural heritage through festivals.
2. Minister D. Sreedhar Babu today made it clear that there is no constitutional violation in appointing the government chief whip in the state legislative council.
3. Endowment Minister Konda Surekha said that strong measures will be taken to protect the temple lands in the State.
4. The Hall tickets for the Telangana Group-1 mains will be available on the TSPSC website from tomorrow.

**ALAI BALAI**: The speakers at the prestigious Alai Balai celebrations held in Hyderabad today, on the eve of Dasara Festival, emphasised the need for promoting unity and keeping intact the cultural heritage through festivals. Governors of various states including Telangana, Uttarakhand, Rajasthan, Meghalaya and former Vice President M Venkaiah Naidu attended the Alai Balai organised by the Alai Balai foundation. Leaders of almost all political parties and eminents from all walks of life attended the Alai Balai celebrations. Haryana Governor Bandaru Dattatreya started the Alai Balai, reflecting the culture of Telangana way back in 2005. Alai Balai has been celebrated a day after Dasara festival since then, providing a platform to bring all sections of the society together. Speaking on the occasion, former Vice President M Venkaiah Naidu said currently unity is very much needed and festivities like Alai Balai will take forward the culture and heritage. Telangana Governor Jishnu Dev Verma said Alai Balai reflected the cultural progress of Telangana state and Indian festivals will promote unity among various sections of people. Speaking on the occasion, Telangana Chief Minister A Revanth Reddy acknowledged the tireless efforts that are being made By Dattatreya in upholding the tradition of Alai Balai. He said Alai Balai celebrations are bringing together leaders and communities from various backgrounds. He emphasized that Dattatreya's role in promoting unity and cultural heritage through Alai Balai has been inspiring, fostering camaraderie among political leaders and the public alike. Union Minister G Kishan Reddy and State Minister Ponnam Prabhakar emphasised the need for observing refrain while speaking in public. They said despite ideological differences against each other one should maintain decency in public as everyone is working for public good after the elections. Union minister Bandi Sanjay, TRS Leaders Harish Rao, Talasani Srinivas Yadav, Srinivasa Goud, PCC chief Mahesh Kumar Goud, party senior leaders and CPI MLA K Sambashiva Rao are among those who took part in Alai Balai. Telangana Cultural and folk forms and traditions including the works of rural artisans came alive on the occasion. (MSL)--29

**ENDOMENTS**: Endowments Minister Konda Surekha said that a survey of the temple lands in the state is being carried out and strong measures will be taken to protect the lands once the details are received. The minister made it clear that if it is found that the temple lands have been encroached upon by anyone, they will be taken back. Minister Konda Surekha inaugurated the Maha Sri Chakrlay at Ramanerswara temple in Nagireddypalli of Bhuvanagiri mandal in Yadadri Bhuvanagiri district. (PTC)---6

**SRIDHAR BABU**: State industries Minister D Sridhar Babu today made it clear that the appointment of the Government chief whip in the state Legislative Council has been done constitutionally. Responding to criticism by BRS leaders, the Minister said there was no violation in the appointment. He said it is improper to politicise everything. Stating that everybody knows what happened when Harish Rao was legislative Affairs minister, he said the chair of the house will take decisions after taking every aspect into consideration. He said the disqualification issue was pending. (MSL)—7

**PM-GATISHAKTI**: The Prime Minister Narendra Modi has lauded the completion of three years of PM Gati Shakti National Master Plan stating that the initiative has emerged as a transformative in revolutionizing India's infrastructure. In a social media post, Modi said that Gati Shakti has significantly enhanced multimodal connectivity, driving faster and more efficient development across sectors. He added that the seamless integration of various stakeholders has led to boosting logistics, reducing delays, and creating new opportunities for several people. The Prime Minister also said that with Gati Shakti, the country is adding speed to fulfil the vision of a Viksit Bharat and it will encourage progress, entrepreneurship, and innovation. (NSD)---10

---52

**CONGRESS**: Hailing the decision of the Telangana government to undertake a caste survey, Congress MP Manickam Tagore said this showed the party's

commitment to social justice. He also criticised the Centre for not taking up the survey. Manickam Tagore, who is Congress in charge of Andhra Pradesh, also questioned Chief Minister N. Chandrababu Naidu over not making public the findings of the caste survey done. Telangana will become the third state after Bihar and Andhra Pradesh to undertake a caste survey. He said Telangana's move to start a caste survey shows Congress' unwavering commitment to social justice. (X)---8

**COUNCIL- BRS**: BRS MLC S. Madhusudhana Chari assumed office as the Leader of the Opposition in the Telangana State Legislative Council today. BRS working president Taraka Rama Rao, party MLA Srinivas Yadav and a host of other party leaders congratulated him on the occasion. Madhusudhana Chary served as the first speaker of the Telangana Legislative Assembly from June 9, 2014 to January 16, 2019. In 2021, Chary was nominated to the Legislative Council under the Governor's quota. (DESK)---7

**PORTAL**: The Cyberabad Police jointly with the National Informatics Centre (NIC) have launched the Cyberabad Police Permission Management System (CPPMS) – a web portal aimed at digitising police services and improving the efficiency of permission approvals. This new system replaces the manual process, reducing delays and ensuring faster, more transparent services for the citizens. The initiative reflects the commitment of police department in using technology for better service delivery, increasing accountability and transparency of the police.(DESK)---7
---74

**HARISH**: Bharat Rashtra Samithi (BRS) senior leader Harish Rao expressed concerns regarding the appointment of Patnam Mahender Reddy as chief whip, when his disqualification petition was pending in court and labelling it unconstitutional. He accused the Congress party of breaching constitutional norms,

emphasizing that the chief whip's role is to facilitate the passage of bills and ensure effective government operations. Rao questioned to whom Mahender Reddy would issue the whip—whether to ruling party members or the opposition. (DESK)---7

**HALL TICKETS**: The hall tickets for the Telangana Group-I Mains examination slated to be held from 21$^{st}$ to 27$^{th}$ of this month will be available from tomorrow. TSPSC said that the candidates can download the hall tickets by entering the details on the tspsc.gov.in website. A total of 31,382 candidates will appear for the mains exam. (PN)---4

**TRAFFIC**: With the conclusion of the Dussehra festival, the Hyderabad-Vijayawada National Highway witnessed heavy traffic as travellers returned to Hyderabad from their hometowns. Near Choutuppal, at the Pantangi toll plaza, additional booths on the Hyderabad side were opened to manage the congestion. The police are regulating the traffic. There is also traffic congestion on the Guntur, Miryalaguda, and Sagar-Hyderabad roads. (PTC-NLG)---6

-

**COTTON**: Rajanna Sircilla district Collector Sandeep Kumar Jha said steps are being taken to procure cotton crop at support price in the district. Cotton has been sown in 42,390 acres of land in the district and the yield is estimated to be more than 30,000 metric tonnes, he said. Stating that the government has announced a support price of Rs 7,521 per quintal for long staple cotton, he advised the farmers not to sell the crop for less than the support price and not to be deceived by the middlemen.(PTC-RS)----6

**PADDY**: Kamareddy District Collector Ashish Sangwan said that 356 centres will be setup in Kamareddy District for procurement of kharif season paddy. The minimum support price for a quintal of paddy is Rs 2,320/- for grade-A variety and Rs 2,320/- for the common variety. An additional Rs.500/- per quintal will be given to the farmers for fine quality paddy, he said, adding that a toll free number

08468-220051 will be set up at the district office to resolve the issues at the procurement centres across the district.(PTC-KR)---7

**VOTERS**: Along with the process of revision of the general voters' list in the state, the process of preparing the voters' list for the biennial elections to the legislative council is going on. The Election Commission of India (ECI) took up the process of revision of the electoral roll as January First as cut of date. The draft voters' list will be published on the 29$^{th}$ of this month. Objections and representations on the draft will be accepted for a month from that day till November 28. Objections and petitions will be resolved till December 24 and the final list will be published on January 6. (DESK)---7

**CANTEEN**: Warangal Municipal Commissioner Ashwini Tanaji Wankhede said the target of setting up Indira Mahila Shakti canteens within the limits of warangal Municipal Corporation will be completed by the end of November. The commissioner suggested that women self-help groups should come forward to set up Indira Mahila Shakti canteens. (PTC)-5